క్లుప్తంగా

లొంకలో జడ్జి పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి

సిరికొండ : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం లొంక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కోర్టు అదనపు జడ్జి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివలింగానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా పురోహితులు జడ్జితోపాటు కుటుంబసభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఏఎస్సై బాల్‌సింగ్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల చైర్మన్ రజనీకాంత్ అన్నారు. పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ప్రణాళిక ప్రకారం చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, మౌనిక, గంగాధర్, శిరీష, సమత, విద్యార్థులు పాల్గొన్నారు.

డీడీలు చెల్లించి కనెక్షన్లు రెగ్యులర్ చేసుకోవాలి

మోపాల్: రైతులు వ్యవసాయ బోరు మోటార్లకు అనుమతి లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా కనెక్షన్లు తీసుకుని నడిపించడం చట్టవిరుద్ధమని, డీడీలు చెల్లించి రెగ్యులర్ చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ ఏఈ నాగశర్వాణి సూచించారు. ఆదివారం మండలంలోని ఎల్లమ్మకుంట గ్రామాన్ని ఆమె పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు రైతులే మరమ్మతులు కథనం సాక్షిలో ప్రచురితం కావడంతో ఏఈ ఆరా తీశారు. మరమ్మతులు చేసిన రైతులతో నేరుగా మాట్లాడి నిజనిజాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు విద్యుత్ సమస్యలపై తొందర పడొద్దని, ప్రాణాలతో చెలగాటమాడొద్దని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లకు అనుమతులు లేకుండా బోరుమోటార్లు నడిపించవద్దని, డీడీలు చెల్లించి ఎన్పీడీసీఎల్‌కు సహకరించాలని కోరారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

నిజామాబాద్ సిటీ: జిల్లాలో పనిచేస్తున్న ఆశా వలంటీర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుకన్య, రేణుక, స్వప్న, రాధా, శోభ, గంగామణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీకి ఈశ్వరీబాయి పేరు పెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వరీబాయి పేరు పెట్టాలని దళిత నాయకుడు, సామాజిక ఉద్యమకర్త బంగారు సాయిలు అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర చరిత్ర తెలియని కొందరు వర్సిటీకి ఈశ్వరీబాయి పెట్టడాన్ని వ్యతిరేకించడం వారి అజ్ఞానాన్ని సూచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, తాటి రాజు, కేశ్‌పల్లి రవి, సక్కి చంద్రశేఖర్, మద్దెల సంతోష్, రత్నాకర్, టీఎన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి
- నడిపల్లి ఇటుక బట్టీ వద్ద ఫ్లెక్సీతో నిరసన



నడిపల్లి ఇటుక బట్టీ వద్ద ఎమ్మెల్యే చర్చకు రావాలని ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న దినేశ్ కులాచారి, నాయకులు

డిచ్‌పల్లి: ప్రజా సమస్యలను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి విమర్శించారు. ఆదివారం బీజేపీ నాయకులు డిచ్‌పల్లి మండలం నడిపల్లి ఇటుకబట్టీ వద్ద 'ఇందూరు అభివృద్ధిపై చర్చకు విచ్చేస్తున్న ఇటుక బట్టీల ఎమ్మెల్యే గారికి స్వాగతం-సుస్వాగతం' అంటూ రాసిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా దినేశ్ కులాచారి మాట్లాడుతూ.. జిల్లాతో పాటు రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిపై చర్చకు రావాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని తాను సవాల్ చేసి నడిపల్లి ఇటుక బట్టీ వద్ద వారికి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేసి ఆహ్వానించామన్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా ఎమ్మెల్యే మాత్రం చర్చకు రాలేదన్నారు. జిల్లా, రూరల్ నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే భూపతిరెడ్డికి చిత్తశుద్ధి లేకపోవడంతోనే చర్చకు రాలేదని విమర్శించారు. జిల్లాలో ఎంపీ అర్వింద్ చేపట్టిన అభివృద్ధి పనులపై తాము ఏ రోజైనా చర్చకు సిద్ధమని దినేశ్‌కుమార్ మరోసారి సవాల్ చేశారు. రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, మంచిప్ప–మాసాని పథకం నవోదయ, గల్ఫ్ బాధితుల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యల గురించి ప్రశ్నించేందుకే ఎమ్మెల్యే భూపతిరెడ్డిని చర్చకు రావాలని తాను సవాల్ చేసినట్లు తెలిపారు. వారం రోజుల పాటు గడువు ఇచ్చినా ఎమ్మెల్యే చర్చకు రాకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే అయితే చర్చకు వచ్చేవారని, మరోసారి గడ్కోల్ వద్ద చర్చకు అవకాశం ఇస్తున్నట్లు దినేశ్ కుమార్ పేర్కొన్నారు. అలాగే మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జిల్లా అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కర్ని చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, నాయకులు వినోద్, శ్యాంరావు, సుదర్శన్ రెడ్డి, నాయుడు రాజన్న, కర్క గంగారెడ్డి, విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి



కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్: మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహరాజ్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కాన్షీరాం 91 జయంతి నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ ఉద్యమానికి ఆచరణాత్మకవాది కాన్షీరాం అని అన్నారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికారం సాధించడమే కాన్షీరాంకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్, ప్రశాంత్, మురళి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాల స్థల పరిశీలన



కలిగోట్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్న దినేశ్ కులాచారి

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్‌లో జవహర్ నవోదయ పాఠశాల కోసం ప్రతిపాదించిన స్థలాన్ని ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలిగోట్‌లో నవోదయ పాఠశాలకు స్థలం అనుకూలంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి నవోదయ పాఠశాల ఇక్కడ ఏర్పాటయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ స్థలం అన్ని విధాల సౌకర్యవంతంగా ఉందన్నారు. ఈ ప్రాంతం నవోదయ పాఠశాలకు ఎంతో అనువుగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పద్మారెడ్డి, నరేశ్ యాదవ్, కన్నెపల్లి ప్రసాద్, తిరుపతి రెడ్డి, మహేందర్, దత్తు గౌడ్, శ్యామ్ రెడ్డి, విక్రమ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పసుపు క్వింటాలుకు రూ. 15 వేలు చెల్లించాలి



మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

డిచ్‌పల్లి: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చే పసుపు క్వింటాలుకు రూ.15వేల ధరతో కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పసుపు రైతులు గత పక్షం రోజులుగా మార్కెట్లోకి పసుపు తెచ్చి అమ్ముదామంటే తగిన ధర లేక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో దళారీలు, వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించి రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. పసుపు పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌లో పసుపునకు వస్తున్న ధర నిజామాబాద్ మార్కెట్‌లో రావడం లేదని, అధికారులు సైతం వ్యాపారస్తుల చేతిలో రైతులు మోసాలకు గురికాకుండా చూడటంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రోజుల కొద్దీ మార్కెట్లో కుప్పలు పోసుకొని ఎదురుచూస్తున్న రైతుల పసుపును కొనుగోలు చేయాలని, వరి ధాన్యం మాదిరిగానే పసుపు క్వింటాలుకు రూ.వేయి బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని, నిజామాబాద్‌లోని చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వమే తెరిపించి నడిపించాలని భూమయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవస్వామి, జేపీ గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు



నూతన దంపతులతో ఎమ్మెల్సీ కవిత

మోపాల్: మండలంలోని కంజర మాజీ సర్పంచ్ భరత్‌కుమార్ దంపతులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. భరత్ వివాహం ఆదివారం జరిగింది. వారిని సాయంత్రం కవిత కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జగన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి





డిచ్‌పల్లిలో దీక్షలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ,ఇందల్వాయిలో..

డిచ్‌పల్లి: రాష్ట్రంలో మాదిగ జనాభాకు తగ్గట్టుగా 9 శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్, జిల్లా ఇన్‌చార్జి ఇంజమురి వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దీక్షల్లో భాగంగా డిచ్‌పల్లి మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా గ్రూప్స్ ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ రిలేదీక్షలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు ఇవ్వాలన్నారు. దీక్షల్లో ఎమ్మార్పీఎస్ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు దప్పు నర్సయ్య, రవికిరణ్, గర్క సాయికుమార్, నర్సయ్య, గంగాదాస్, దుర్గి లక్ష్మి, రాములు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పర సంజీవ్ డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంపత్, పోర గణేశ్, దుబ్బాక రాజన్న, కృష్ణ, సతీశ్, వెంకటేశ్, నర్సయ్య, సంజీవ్, కట్ల చిన్న సాయన్న, బతుకమ్మ ప్రవీణ్, ఒడ్డెన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో..

ఇందల్వాయి: ఎస్సీలను ఏ, బీ, సీ, డీ లుగా గుర్తించాలని ఎమ్మార్పీఎస్ ఇందల్వాయి నాయకులు అన్నారు. మండల ఇన్‌చార్జి మందమాల నాగభూషణం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ బృందం ప్రభుత్వానికి తప్పులతో కూడిన నివేదికను అందించిందని వారు విమర్శించారు. కార్యక్రమంలో నామాల గంగాధర్, తెడ్డు మహేందర్, బుర్రన్న, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన డీసీఈబీ సెక్రెటరీ



సీపీతో డీసీఈబీ సెక్రటరీ సీతయ్య

ఖలీల్‌వాడి: పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను నిజామాబాద్ డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య ఆదివారం సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీ నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయంలో పూజలు

మోర్తాడ్: మోర్తాడ్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆదివారం స్వామివారిని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రవీణ్ శర్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్, నాయకులు బోగ ఆనంద్, గోపిడి సత్యనారాయణ, గడ్డం రవి, దడివె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాధికారి అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

నిజామాబాద్‌నాగారం: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో అశోక్ అన్నారు. ఆదివారం యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో గత నెల 16న నిర్వహించిన పదో తరగతి ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. యూఎస్ఎఫ్ఐ విద్యార్థుల్లో ఉన్న సజనాత్మకతను వెలికితీసేలా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో అన్వేష్, పెద్ద సూరి, గణేశ్, మహేశ్, దుర్గా, వేణు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



ఉద్యోగం పొంది హైదరాబాద్‌కు వెళ్తున్న విద్యార్థులు

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని ఆకుల లలిత రాఘవేందర్ ఫౌండేషన్‌లో శిక్షణ పొంది ఉద్యోగం పొందిన వారిని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్‌లో ఐటీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అందులో 42 మంది హైదరాబాద్‌లోని శంషాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. వీరు ఆదివారం జాబ్‌లో జాయిన్ అయ్యేందుకు నగరం నుంచి హైదరాబాద్‌కు బస్సులో బయలుదేరి వెళ్లారు. తమకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం వచ్చేలా చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో చక్రస్నానం



ధ్వజారోహణం చేస్తున్న పురోహితులు



ఉత్సవ మూర్తులకు చక్రస్నానం చేయిస్తున్న అర్చకుడు

నిజామాబాద్ రూరల్: నగరంలోని గంగస్థాన్‌లోని ఉత్తర తిరుపతి క్షేత్రం బ్రహ్మోత్సవాలు భాగంగా చివరి రోజు ఆదివారం ఉదయం స్వామివారికి నిత్యహోమం, బలిహరణ, రథోత్సవం, చక్రస్నానం, ధ్వజావరోహణం, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, పుష్పయాగం, నీరాజనం, మంత్ర పుష్పం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. వేద పండితుడు బ్రహ్మశ్రీ వేదాంతం గోపికృష్ణశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణ మధ్య యంత్ర ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	82,047		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిక్చర్స్)

- స్క్రీన్-1 దిల్‌రూబా(తెలుగు)-11.00, 4.35, 7.30, 10.25 -ఛావా(హిందీ)-1.40
- స్క్రీన్-2 యుగానికి ఒక్కడు(తెలుగు)-11.00, 4.40; కోర్ట్(తెలుగు)-1.45, 7.35, 10.30
- స్క్రీన్-3 ఆఫీసర్ ఆన్ డ్యూటీ (తెలుగు)-1.30, 7.30 -ఛావా(తెలుగు)-4.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఛావా(తెలుగు)-10.00, 4.15; ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.20; కోర్ట్(తెలుగు)-7.35, 10.40
- స్క్రీన్-2 కోర్ట్(తెలుగు)-10.00, 4.25; ఛావా(తెలుగు)-1.05, 7.30; ఛావా(హిందీ)-10.50
- స్క్రీన్-3 ఛావా(హిందీ)-10.30, 1.50; ల్యాంప్(తెలుగు)-5.10; రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-7.35; యుగానికి ఒక్కడు(తెలుగు)-10.45
- స్క్రీన్-4 దిల్‌రూబా(తెలుగు)-10.15, 4.10, 7.20, 10.30; 1000 వాలా(తెలుగు)-1.25

- లలితామహల్ కోర్ట్ (తెలుగు)
- దేవి దిల్‌రూబా(తెలుగు)
- నటరాజ్ యుగానికి ఒక్కడు (తెలుగు)
- విజయ్ ఛావా (తెలుగు)



జిల్లా కేంద్రంలోని జీజీ కళాశాల మైదానంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో 56 శాఖల సంగమం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ ప్రముఖులు పాల్గొన్నారు. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్





గీతా భవనంలో మహిళా దినోత్సవం



మహిళలను సన్మానించిన సంఘం సభ్యులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న గీతాభవనంలో ఆదివారం రాత్రి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అందరూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మంజుల, శైలజ, సౌమ్య, ఉజ్వల, అరుంధతి, రూప, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.